విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 30 నవంబర్ 2025

# పి.కొత్తపల్లి నూతన తారు రోడ్డు ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ








- పి.కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు హారతి పట్టిన ప్రజలు
- ఐదేళ్లలో వైసిపి ఒక రోడ్డు అయిన నిర్మించిందా
- 1.25 లక్షల నిధులు వెచ్చించి బీటీ రోడ్డు, సీసీ రోడ్డు నిర్మాణం
- ఎన్నో ఏళ్ల ప్రజల కలను నెరవేర్చిన ఎమ్మెల్యే

ఆత్మకూరు, నవంబర్ 29 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం పి. కొత్తపల్లి గ్రామనికి శనివారం రోజున రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా ఆత్మకూరు మండలం కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే కు సునీతమ్మకు స్థానిక మహిళలు హారతి పట్టి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం నూతన తారు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక గ్రామంలో కూడా కిలో మీటర్ రోడ్డు వేయలేని అసమర్థ ప్రభుత్వం వైసిపి అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అన్నారు. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, రైతన్నా-మీ కోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మెయిన్ రోడ్డు నుంచి పి.కొత్తపల్లి గ్రామానికి కోటి రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును, 25లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆర్డిటి సంస్థ, గ్రామపంచాయతీకి సంబంధించిన రూ. 5.40లక్షల నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం రైతన్నా-మీకోసం కార్యక్రమంలో పాల్గొని కంది, చీనీ పంటలను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ పథకంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నారాయణస్వామి 8ఎకరాల్లో సాగు చేసిన కంది పంట, పరంధామ 5ఎకరాల్లో సాగు చేసిన చీనీ చెట్లను పరిశీలించారు. అయితే రెండు పంటల దిగుబడి ఆశాజనకంగా లేదని రైతులు వాపోయారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా దిగుబడిపై ప్రభావం చూపుతోందన్నారు. వ్యవసాయశాఖ అధికారులతో ఆమె మాట్లాడి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. ఆ తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపల్లిలోని బీసీ కాలనీ వాసులు వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని చెప్పగానే.. ఎమ్మెల్యే సునీత వెంటనే స్పందించి లక్ష రూపాయలు విరాళం ప్రకటించి అందజేశారు. ఆత్మకూరు మండలంలోని ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం విడుదల చేసినందుకు ముస్లిం సోదరులు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తుల తరఫున పరిటాల కుటుంబానికి మరియు టీడీపీకి రుణపడి ఉంటామన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో రైతులకు 50 శాతం సబ్సిడీతో జిప్సం అందజేశారు. గ్రామంలో రోడ్లు వేయాలని ఆ రోజు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయగా.. ఆ గ్రామాలన్నీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటలుగా ఉన్న గ్రామాలని అలాంటి గ్రామాలకు మేమేందుకు మీకు నిధులిస్తామని చెప్పారన్నారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ హయాంలో మంత్రిగా ఉన్న సమయంలో జపనీస్ టెక్నాలజీతో అనంతపురం కళ్యాణదుర్గం ప్రధాన రహదారి నుంచి గ్రామం వరకు 1కిలోమీటర్ బిటి రోడ్డు, కల్వర్ట్స్ నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు విడుదల చేసినట్టు చెప్పారు. కొన్ని రోజులకే అధికారం మారడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు. గత వైసిపి హయంలో కిలోమీటర్ రోడ్డు పని కూడా పూర్తి చేయలేదన్నారు. అదే తెదేపా ప్రభుత్వం వచ్చి రాగానే నన్ను ఆదరించిన నా ప్రజల కోసం నేను ఎమ్మెల్యే అయిన తర్వాత బిటి రోడ్డు పూర్తి చేసినట్టు చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఈ ఒక్క గ్రామంలోనే 165 మంది రైతులకి 16లక్షల 50వేలు అందజేసినట్టు చెప్పారు. రైతులకు వ్యవసా-యంలో ఎలాంటి సమస్యలు ఉన్నా.. వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. అరటి పంటకు ప్రస్తుతం ధరలు లేవని రైతులు ఆందోళన చెందుతున్నారని.. దయచేసి పంటను అలాగే వదిలేయవద్దన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని.. మొక్కజొన్న, అరటి రైతులకు రెండు మూడు రోజుల్లో ఒక మంచి ప్రకటన ఉంటుందన్నారు. ప్రస్తుతం అరటికి ధర లేదని అంతా టమోటా పంటనో మరొక పంటనో అంతా ఒకే పంట వేయవద్దన్నారు. వ్యవసాయశాఖ అధికారులు కూడా రైతులకు ఎప్పుడు ఏ పంట వేయాలి.. దిగుబడులు వచ్చే సమయానికి ధరలు ఎలా ఉంటాయన్నది అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీతమ్మ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఇంచార్జ్ ధర్మవరపు బాలాజీ, మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, తహశీల్దారు లక్ష్మీ నాయక్, ఎంపీడీవో లక్ష్మీ నరసింహ, వ్యవసాయ శాఖ ఏడి, మండల వ్యవసాయ అధికారి, ఏ ఈ ఓ, అక్కమ్మ, రాష్ట్ర వికలాంగుల చైర్ పర్సన్ గడిపూటి నారాయణస్వామి, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల డైరెక్టర్ భూమే వెంకటనారాయణ, సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, ఓబులపతి, తిక్క స్వామి, పెద్ద లక్ష్మమ్మ, కార్తీక్ బొమ్మయ్య, కొత్తపల్లి బూత్ కన్వీనర్ ఉమాపతి, టి.సూరి, వెంకటేశులు, సురేంద్ర చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తేదేవ పార్టీ అభిమానులు ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీని విజయవంతం చేయండి




అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ )
డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించి పాత్రికేయ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఈరోజు జరిగింది.
ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధి తగ్గుముఖం పడుతోందని భవిష్యత్తులో హెచ్ఐవి రహిత జిల్లాగా అనంతపురం జిల్లాను నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకొరకు జిల్లాలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమ సిబ్బందితోపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అనేక రకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసీటీసీ కేంద్రాలలో ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడంతోపాటు, హెచ్ఐవి ఉందని నిర్ధారణమైన వారికి ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందజేస్తున్నట్లు తెలిపారు.
జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1 నాడు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ క్లాక్ టవర్ సుభాష్ రోడ్ మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయటంతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హెచ్ఐవి నియంత్రణలో సమ-ర్థవంతంగా పనిచేసిన ఉద్యోగులకు, సహకరించిన ఇతర అధికారులు, వ్యక్తులకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేయటం జరుగుతుందని తెలిపారు. అలాగే అదే రోజు సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమం నిర్వహించి అనంతరం హెచ్ఐవి తో జీవిస్తున్న వారితో జిల్లా అధికారులు సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
అలాగే జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విభాగంగా ఎంపికయిందని, వైరల్ లోడ్ లాబొరేటరీ, స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ లింక్ వర్కర్ స్కీం కూడా రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు. వీరికి డిసెంబరు 1 వ తారీఖున విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ విభాగం ప్రోగ్రాం మేనేజర్ వెంకటరతనం, రమణ, డెమో నాగరాజు, ఎచ్ ఈ ఈ ఓ త్యగరాజు , డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## పుట్టపర్తిలో సాఫ్ట్ వేర్ చెరుకూరి చంద్రశేఖర్ అంత్యక్రియలకు హాజరైన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి, నవంబర్ 29 (అనంత ప్రభ )
పుట్టపర్తి టిడిపికి చెందిన చెరుకూరి తిరుపాలమ్మ కుమారుడు యువ సాఫ్ట్వేర్ చంద్రశేఖర్ (45) కృష్ణా జిల్లా నందిగామ మండలంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. చంద్రశేఖర్ అంత్యక్రియలు సొంత గ్రామమైన పుట్టపర్తిలో శనివారం నిర్వహించారు. ఈ అంత్యక్రియలకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మృతుడు చంద్రశేఖర్ భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొన్ని కారణాలవల్ల రాలేకపోవడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా హాజరై మృతుడు చంద్రశేఖర్ తల్లి తిరుపాలమ్మను పరామర్శించి ఓదార్చారు. యువ సాఫ్ట్వేర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు చంద్రశేఖర్ మృతికి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని దేవుడు ఆ కన్నతల్లి కడుపు కోతను మిగిల్చిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు భరోసా ఇచ్చారు. అమెరికాలో సాఫ్ట్ వేర్ గా పనిచేస్తూ కూటమి ప్రభుత్వంలో సాఫ్ట్వేర్ రంగాన్ని అభివృద్ధి కోసం విజయవాడలో ఎంఓయుకు కుదుర్చుకోవడానికి వెళ్లి తిరిగి సొంత గ్రామమైన సత్యసాయి జిల్లా పుట్టపర్తికి కారులో తిరిగి వస్తుండగా నందిగామ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విధితమే. చెరుకూరి చంద్రశేఖర్ అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు టీడీపీ కన్వీనర్లు బోయ రామాంజనేయులు సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు ,రామారావు, అంబులెన్స్ రమేష్,జయప్రకాష్ , బేకరీ నాయుడు, సుబ్రహ్మణ్యం చెన్నకేశవులు , సురేష్ చౌదరి , టీడీపీకి చెందిన పుట్టపర్తి నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అంబరాన్ని అంటిన జే.ఎల్. మురళీధర్ జన్మదిన వేడుకలు..



అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ )
అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి. జే.ఎల్ మురళీధర్ గారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ నందు పాలకవర్గ సభ్యులు మరియు బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు డైరెక్టర్ మాగిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామి దయానంద గురుకులంలో విద్యా సామాగ్రి పంపిణీ ప్రభుత్వ ఆసుపత్రి నందు మరియు పలు వృద్ధాశ్రమాలు అనాధాశ్రమాల నందు అన్న వితరణ కార్యక్రమం చేయడం జరిగింది సాయంకాలం జే.ఎల్. మురళి నివాసం వద్ద భారీగా ఏర్పాటు చేసిన డీ.జే లైటింగ్స్ మధ్య చిన్నారుల నృత్యాలుఅలకరిచాయి మిత్రులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వందలాదిగా సంబరాల్లో పాల్గొనిజె. యల్. మురళికి పూలు పండ్లు శాలవాలతో వాళ్ళ ప్రేమను అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో భారీ ఎత్తున తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమాన సంఘాలు ఈ పుట్టినరోజు వేడుకలో పాలుగోన్నారు

## శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి 22 శనివారం పూర్తి చేసుకున్న అన్నదాన కార్యక్రమం




శింగనమల, నవంబర్ 29 (అనంత ప్రభ )
ఇంటి దేవుడైన వంటి శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం పూజా కార్యక్రమం అన్నదానానికి , భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి అన్నదానానికి మదనపల్లి ఆదిరెడ్డి క్రాసింగ్ కిరాణా అంగడి బెల్లం బెల్లం ఇచ్చినందుకు
సెల్వ కప్పి సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు వారి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు రామ్ చరణ్ యాదవ్ మాట్లాడుతూ ,కార్యక్రమానికి సహకరించిన స్వామివారి భక్తులందరికీ వారికి కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు స్వామివారి భక్తులు
శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల స్వామివారి ఇరువురి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమానికి 22రాలు. స్వామివారి భక్తుడు అన్నదనానికి, గోవిందరాయునిపేట ఏ కుల కూరగాయలు మండి అది కూరగాయలు, అందిస్తున్నారు అలాగే అనంతపురం భాస్కర్ రాయల్ మండివారు పచ్చిమిరపకాయలు అందిస్తున్నారు, , స్వామివారి భక్తులు గా సహకరించినందుకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాం
అన్నదానానికి కార్యక్రమంలో పాల్గొన్నారు అయ్యప్ప స్వాములు శివ స్వాములు భక్తులందరికీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు అలాగే అన్నదాన కార్యక్రమంలో జయరాముడు, యాదవ్,గురుస్వామి గుంటక జలాల్పురం లక్ష్మీనారాయణ, రోటరీ పురం రైస్ మిల్ బయన్న యాదవ్,మంగళ ఆదినారాయణ, నాగలింగ రెడ్డి రాముడు, ,రుషింగు, నల్లప్ప,వడ్డే పెద్దన్న, కార్యక్రమంలో సింగనమల శివపురం , బండమీదపల్లి చక్కరాయిపేట, పెద్దమట్లగుంది నాయనవారిపల్లి,సులకం చెరువు, గోవిందరాయునిపేట ,,శోధన పల్లి పోతురాజు కాలవ , జూలా కాలవ అనేక మండల జిల్లా రాష్ట్ర అనేక రాష్ట్రాలు వారు అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వామివారి సన్నిధిలో దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పల్లికి సేవ.



ఉరవకొండ, నవంబర్ 29 (అనంత ప్రభ )
జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నాహొబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం అడ్డపల్లికి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి మూల విరాట్ వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## గడేకల్లు కొండ పైకి విద్యుత్



ఉరవకొండ, నవంబర్ 29 (అనంత ప్రభ )
విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామానికి వాయువ్య దిశలో ఉన్న చౌడమ్మ కొండ పై భాగంలో భీమలింగేశ్వర స్వామి ప్రథమ ఆలయం మరియు సూర్య చంద్రుల చౌడేశ్వరి దేవి పురాతన దేవాలయం ఉన్నాయి.
భక్తులు తరచుగా కొండపైకి వెళ్ళి అమ్మవారిని స్వామివారిని దర్శించుకుంటూ, ధ్యాఊరలు పూజలు నిర్వహిస్తూ ఉంటారు.
కొండపై విద్యుత్ సరఫరా మరియు ప్రాథమిక ప్రధాన వసతులు లేనీ కారణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడానికి
భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పయ్యావుల సోదరుల దృష్టికి తీసుకెళ్ళగా, వారు వెంటనే స్పందించి ఆధ్యాత్మిక సేవాభావంతోబి ముందుకు వచ్చి కొండపైకి 13 విద్యుత్ పొల్లను ఏర్పాటు చేయించేలా ప్రత్యేక కృషి చేశారు.
ప్రస్తుతం పనులు పూర్తయ్యాయి, కొండపైకి వెళ్లే భక్తులకు విద్యుత్ సమస్యలు తొలగి, సౌకర్యం కలిగింది. దీనికి గాను భక్తులు పయ్యావుల సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



గుమ్మఘట్ట, నవంబర్ 29 (అనంత ప్రభ )
మండల పరిధిలోని దేవరెడ్డి పల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ లబ్ధిదారులతో మాట్లాడారు, అలాగే రైతులకు డ్రిప్ పరికారాలను రైతులకు అందజేశారు, వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉంటూ రైతులకు పలు పంటలపై తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆదేశించారు
ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న, గిరిమల్లప్ప, సీనియర్ నేత ఉస్మాన్ సాబ్, సర్పంచ్ నాగరాజు,వెంకటేశులు, బెలోడు సంజీవ, బంజోబయ్య, తిమ్మప్ప, తిప్పేస్వామి, రమేష్,లోకేష్,పైదొడ్డి రాజు, ఐ టిడిపి.రవిచంద్ర, ఎర్రిస్వామి, గ్రామ కార్యకర్తలు నాయకులు రెవెన్యూ సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## వై. సి. పి. నేత కృష్ణ మూర్తి అరెస్ట్



అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ )
అనంతపురం జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ బావ వైసీపీ నేత కృష్ణమూర్తిని అరెస్ట్ చేసిన అనంతపురం 1టౌన్ పోలీసులు
గత వారంలో టిడిపి బూత్ ఇంచార్జ్ గోపాల్ పై దాడి చేసిన కృష్ణమూర్తి, అతని అనుచరులు
అనంతపురం 1టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితులు
నేడు అరెస్టు చేసి, కోర్టుకు హాజరుపరచిన పోలీసులు
14 రోజులు రిమాండ్ విధించిన న్యాయస్థానం

## మెడికల్ కాలేజీల కోటి సంతకాల సేకరణ నాయకులతో సమీక్ష ఉరవకొండ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



ఉరవకొండ, నవంబర్ 29 (అనంత ప్రభ )
ఉరవకొండ నియోజకవర్గ మండలాల ముఖ్య నాయకులతో ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి శనివారం కోటి సంతకాల సేకరణ ,రచ్చబండ కార్యక్రమాలపై అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉరవకొండ నియోజకవర్గం లోని ప్రతి మండలంలో త్వరితగతిన కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేసి ప్రతి మండలం నుంచి సంతకాలను పూర్తి చేసి నియోజకవర్గం తరఫున మన వంతుగా ధ్రువపత్రాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించాలని మండలాల ముఖ్య నాయకులకు ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ విశ్వేశ్వర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. దీనిపై ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వీరన్న ఆరు మండలాల కన్వీనర్లు, వైయ-స్సార్సీపీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి చంద్రబాబు అధిక ప్రాధాన్యత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, నవంబర్ 29 (అనంత ప్రభ )
పేదలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాయదుర్గం నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున ఎక్కువ మంది బళ్లారి, బెంగళూరు నగరాల్లో ఆసుపత్రులకు వెళ్లి ఆపరేషన్లు చేయించుకొంటున్నారన్నారు. వైద్యం కోసం అధికంగా అప్పులు చేసి చాలా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయన్నారు. అలాంటి కుటుంబాలపై
ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఆపదలో ఉన్న ఆయా కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప హృదయంతో, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉదారంగా ఆర్థిక సహకారం అందచేస్తున్నారని తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఈ యేడాదిన్నర కాలంలో రూ. 1.45కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందచేయటం జరిగిందన్నారు. ఈ రోజు 33 మందికి రూ. 19.70 లక్షలు రూపాయలు చెక్కుల రూపంలో సాయం అందచేస్తున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చాలా కుటుంబాలను ఉదతాభక్తి సాయం ద్వారా ఆదుకోవటం తనకు చాలా సంతృప్తి నిస్తోందన్నారు. సాయం పొందిన కుటుంబ సభ్యులు చాలా సంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎన్నడూ అందనంత భారీ మొత్తంలో సామాన్యులకు చంద్రబాబు ప్రభుత్వంలో అందుతోందని హర్షం వ్యక్తపరుస్తున్నారన్నారు. మునుపెన్నడూ ఇలాంటి సాయం చూడలేదని వారంటుంటే చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తపరిచారు

## కోటి సంతకాల సేకరణ ప్రతులను అందజేసిన మండల నాయకులు



బొమ్మనహాల్, నవంబర్ 29 (అనంత ప్రభ )
వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు మెట్టు గోవింద రెడ్డి గారి ఆదేశాల మేరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బొమ్మనహాల్ మండలం వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమంచేయడం జరిగింది
ఇందులో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రైవేట్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు ప్రజలు చేయడం జరిగింది, కోటి సంతకాల సేకరణ పూర్తయిన ప్రతులను రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి గారికి ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు కార్యకర్తలు అందజేశారు
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రజా ప్రతినిధులు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కురుబ బలికొండ శంకర్ పైన దాడి



అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ )
అనంతపురం రాష్ట్ర మరియు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి కురుబ కలస్తులకు రాప్తాడు నియోజకవర్గము కుర్లపల్లి శంకర్ అను నేను తెలియపచేయడం ఏమనగా
మొన్న అనంతపురం నగరంలో నా మీద జరిగిన దాడి చేసిన విషయం మన కులస్తులకు తెలుసు
ఆ దాడి చేసిన వ్యక్తులు ఎవరు అనుకున్నార సాక్షాత్తు మాజీ మంత్రి ప్రస్తుత సత్యసాయి జిల్లా అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జ్ ఉషశ్రీ చరణ్ గారి అనుచరులు అనేది మీ అందరికి ఆధారాలతో సహా పెడుతున్న..
ఇలాంటి వ్యక్తి మన కులస్థురాలు అని చెపుకోడానికి సిగ్గుచేటు ఎందుకు అంటే గతంలో కూడా ఈమె కళ్యాణదుర్గం ఎమ్మెల్యే మంత్రిగా ఉన్న సమయంలో మన కురుబ కులానికి చెందిన వ్యక్తిని ఎన్ని రకాలుగా ఎస్సి ఎస్టీ కేసులు పెట్టి వేధించిన విషయం జిల్లాలో నియోజకవర్గములో ఉన్నవారికి తెలుసు..
నిఛాతినిచమైన చరిత్ర ఈమెది
కురుబ కులస్తుల ఓట్లతో గెలిచి కురుబల మీద దాడులు కేసులు పెట్టె ఇలాంటి వ్యక్తికి మరోసారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే ముందుముందు ఎన్నో పరిణామాలు చోటు చేసుకునే పరిస్థితి ఉంది..
కావున మాజీ ముఖ్యమంత్రి జగన్ గారు ఇలాంటి వారిని పక్కన పెడితే మంచిది లేదు పక్కనే పెట్టుకుంటే మీకు మీ పార్టీకి భవిష్యత్ ఉండదు జాగ్రత్త
త్వరలో మీ ఇంటిని మేము మా కులస్తులు యువత పెద్ద ఎత్తున వచ్చి చుట్టూ ముడుతాం మేడమ్
జిల్లాలో ఏ నియోజకవర్గములో కానీ మీకు ఎమ్మెల్యే ఎంపీ సిటు కేటాయిస్తే నిన్ను ని పార్టీని సమాధి కడుతాం కావున ఇలాంటి వారికి పార్టీలో కానీ కులంలో కానీ స్థానం ఉండకూడదు అని తెలియచేసుకుంటున్నాము

## అర్హులైన రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ



పుట్టపర్తి, నవంబర్ 29 (అనంత ప్రభ )
పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువులో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సేవలో మనకూటమి ప్రభుత్వం అనే కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రైతు సంక్షేమం సాధ్యమన్నారు. గత వైసిపి పాలనలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పరికరాలను మంజూరు చేయలేదని గుర్తు చేశారు. రైతాంగాన్ని కూడా గాలికి వదిలేసారని విమర్శించారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పీఎం కిసాన్ పథకం కింద ప్రతి ఏటా రూ. 20 వేలు అన్నదాత సుఖీభవ పథకం మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడతలుగా రూ. 14వేలు రైతు ఖాతాలో జమ చేశామని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజు చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. రైతు సేవలో మన ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అదేవిధంగా భూగర్భ జలాల పెంపుకు ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టుకోవాలని కోరారు. కాలానికి తగ్గట్టుగా సీజన్ పంటలు సాగుచేసుకోవాలని రైతాంగానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ చెక్ పోస్ట్ లు తనిఖీ



ఉరవకొండ, నవంబర్ 29 (అనంత ప్రభ )
అనంతపురం అసిస్టెంట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి విడపనకల్ మండలం నందు సరిహద్దు ప్రాంతంలో ఉన్న విడపనకల్, డొనేకల్ ఎక్సైజ్ చెక్ పోస్టులను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ అధికారులకు కర్ణాటక నుండి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని అక్రమ మద్యం రవాణా ను అరికట్టాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలలో ఏ ఈ ఎస్ తో పాటు ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర,, చెక్ పోస్ట్ అధికారి బ్రహ్మయ్య, ఎస్సై వీర-స్వామి పాల్గొన్నారు

## నకిలీ చాక్లెట్ ప్యాకెట్లు అమ్మకం ఏజెన్సీకి రూ. 50 వేలుజారిమాన



ఉరవకొండ, నవంబర్ 29 (అనంత ప్రభ )
బొమ్మనహాళ్ మండలం ఉద్దే హాల్ గ్రామంలో పిల్లలకు అమ్మవలసిన చాక్లెట్ ఎలాంటి లైసెన్స్ లేకుండా, తయారు చేసే తేదీ గడువు లేకుండా విక్రయిస్తున్నట్లు తూనికల కొలతల శాఖ అధికారి శంకర్ గుర్తించారు. దుకాణంలో ఉన్న అనేక ప్యాకెట్లను పరిశీలించగా తేదీ లేకుండా విక్రయిస్తున్నట్లు తేలిందని ఆయన తెలిపారు. ఏజెంట్ నిర్వాకుడికి రూ50 వేలు రూపాయలు జారిమాన విధించారు. మరోసారి ఇలాంటి నకిలీ విక్రయిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## నాగ నతనహళ్లి గ్రామం ఆదోని మండలంలోనే ఉండాలి



ఆదోని, నవంబర్ 29 (అనంత ప్రభ )
ఆదోని మండలం మేము పెద్ద హరివాణం రాలేము నాగ నాతనహళ్లి గ్రామానికి ఆదోని మండలం గానే ఉండేది మాకు ఆదోని కేవలం 10 కిలోమీటర్లు ఉంది పెద్ద హరివాణం దాదాపు 30 కిలోమీటర్లు దూరం ఉంది ఇది కనబడదా అర్థం కాదా ఇదేగాని జరిగితే ఏకంగా రాజకీయ నాయకులు అధికారులు మా గ్రామానికి అడుగుపెట్టనివ్వం.
ఓట్లు వెయ్యడానికి ముందుకు కొనసాగించలేము ఎవరు అనుమతి ఇచ్చారు మీకు మా గ్రామ ప్రజలు ఇష్ట ఇష్టాలు ఉండవా అడిగే తెలుసుకోవాలని ఇదేనా మీ ఇష్టం మేము ముందుకొస్తే ఊరుకోము ఖబర్దార్ ఇప్పుడు మన గ్రామంలో ప్రతి ఒక్కరు చేతులు కలిపే సమయం వచ్చింది అందరూ ఒకటే మన గ్రామాన్ని ఆదోని మండలానీకే అంకితం చేసుకోవాలి నాగ నతనహళ్లి విడిపోనివం నాగ నతనహళ్లి గ్రామ ప్రజలు మీ సేవ రాజు.

## సత్య కోచింగ్ ఆధ్వర్యంలో లో హాస్టల్ విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందచేత




అనంతపురం, నవంబర్ 29 (అనంత ప్రభ )
అనంతపురం ఆర్ట్స్ కాలేజ్ నందు బాయ్స్ హాస్టల్ నందు బాలుర్లకు సత్య కోచింగ్ యాజమాన్యం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థిలకు క్రీడా సామాగ్రి మరియు వారికీ కావలసిన స్టడీ మెటీరియల్ కూడా ఫ్రీగా అందచేయడం వారికీ కంపిటటివ్ పోటీ పరీక్షలకు కోచింగ్ కూడా అందుబాటులో వుంది అంటూ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ చలపతి శంకర్ హమ్మద్ బాలాజీ నాయక్ ఇతర అధికారులు పాలుగోన్నారు.



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com